అచ్చంపేటటౌన్ : అబ్దుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొల్లాపూర్ : అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థినులు

ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళి

అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నియోజక వర్గాల్లో ఆయా మండలాల్లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని శనివారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కా ర్యాలయాల్లో అధికారులు, ఆయా పార్టీల నాయకులు, సంఘాల సభ్యులు ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన దేశానికి సేవలను గుర్తు చేసుకున్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూలై 27

బిజినేపల్లి : కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

పదర తాజా మాజీ జెడ్పీటీసీ రాం బాబు నాయక్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. అనంతరం కేటీఆర్ అతడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

– అచ్చంపేటటౌన్, జూలై 27

మండలానికి పంచాయతీ కార్యదర్శుల రాక

అచ్చంపేట రూరల్, జూలై 27 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలో భాగంగా మండలంలో ఖాళీగా ఉన్న మూడు గ్రామ పంచాయతీలకు గ్రామ కార్యదర్శులను ప్రభుత్వం నియమించినట్లు ఎంపీడీవో మధుసూదన్ గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. పెద్దకొత్తపల్లి నుంచి బొమ్మనపల్లికి రమేశ్‌బాబు, బల్మూరు మండలం పాలిశెట్టిపల్లి గ్రామ పంచాయతీ నుంచి గుంపన్‌పల్లికి ధనరాజ్, ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామ పంచాయతీ నుంచి చౌటపల్లికి నేనావత్ తులసీరాంనాయక్ నూతనంగా పంచాయతీ కార్యదర్శులుగా నియమించబడ్డారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, జూలై 27 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జంగిలి ప్రసాద్ తల్లి మొగులమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం విషయం తెలిసిన మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, బీజేపీ తాలూకా ఇన్‌చార్జి శేఖర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అందరూ కలిసి రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో ఆయా పార్టీల నాయకులు మధుసూదన్‌రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, నిరంజన్, ఆనంద్, అశోక్ ఉన్నారు.

అన్నదానం ఎంతోగొప్పది

నాగర్‌కర్నూల్, జూలై 27 : అన్నదానం ఎంతో గొప్పదని సత్యసాయి సేవా సంస్థ రాష్ట్ర మహిళా యూత్ కోఆర్డినేటర్ నాగజ్యోతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సత్యసాయి శిరిడీ సాయి మందిరంలో స్వామివారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సంస్థ కన్వీనర్ విశ్వనాథం, సాయి ప్ర శాంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు హకీం మురళి, సభ్యులు ఈశ్వరయ్య, బాలకృష్ణ, మహిళా కన్వీనర్లు, ట్రస్టు, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

శనేశ్వరుడికి తిలాతైలాభిషేకం

బిజినేపల్లి, జూలై 27 : మండలంలోని వడ్డెమాన్‌లో శనేశ్వరుడికి శనివారం భక్తులు తిలాతైలాభిషేకం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయానికి ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి భక్తులు చేరుకొని నువ్వుల నూనెతో అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం నందీశ్వరాలయంలో శివలింగానికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు విశ్వనాథశాస్త్రి, శాంతాకుమార్, ఆలయ చైర్మన్ గోపాల్‌రావు, వెంకటేశ్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, జూలై 27 : ప్రతిఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో ఏపీజే అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ ప్రాణాలను కాపాడటంలో సీపీఆర్ కీలకమన్నారు. వైద్యాధికారి సుధాకర్‌లాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఉరుకులు, పరుగుల జీవితంలో చాలా మందికి అనారోగ్య సమస్య లు తలెత్తుతున్నాయన్నారు. అత్యవసరంలో సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ట్రైనర్లు డాక్టర్ శివకుమార్, శివశంకర్ సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప వైద్యాధికారి వెంకటదాసు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్‌నాయక్, ప్రోగ్రాం అధికారులు కృష్ణమోహన్, లక్ష్మణ్, డీపీవో రేణయ్య, ఏఎంవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

- 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

బెల్లం పానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ అధికారులు

కోడేరు, జూలై 27 : మండలంలోని నార్యానాయక్‌తండా, నాగులపల్లితండా, మూలమడుతతండా, ఠాగూర్‌తండాల్లో శనివారం కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. సారా తయారీ కోసం నిల్వ ఉంచిన 800 లీటర్ల బెల్లం పానకాన్ని కింద పారబోశారు. 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. టాగూర్ తండాకు చెందిన ఓవ్యక్తి తన టీవీఎస్ వాహనంపై 6లీటర్ల సారాను విక్రయించడానికి తీసుకెళ్తుండగా తనిఖీలో భాగంగా పట్టుబడినట్లు సీఐ నాగిరెడ్డి తెలిపారు. పట్టుబడిన టీవీఎస్ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. అనంతరం ఆయా తండాల గిరిజనులతో వారు సమావేశమై అవగాహన కల్పించారు. దాడుల్లో కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి, సిబ్బంది శారద, అరుణ పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

పాఠశాలలో బోనాల పండుగను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అచ్చంపేటటౌన్, జూలై 27 : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగని గీతాంజలి, జీఎన్ఆర్ ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ హలరాజు అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆయా పాఠశాలల్లో బోనాల పండుగ కార్యక్రమాల ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించడం కోసం బోనాల పండుగను విద్యార్థుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా రెడ్ కలర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గీతాంజలి హైస్కూల్ ఇన్‌చార్జి సనా మెహ్రా, జీఎన్ఆర్ ఆదిత్య స్కూల్ ఇన్‌చార్జి గౌస్, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుళ్ల ఆకస్మిక బదిలీలు

వెల్దండ, జూలై 27 : స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న నలుగురు కానిస్టేబుళ్లు ఆకస్మిక బదిలీ అయ్యారు. మండల కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుళ్లు వెంకటేశ్, అమర్ సింగ్, భాస్కర్, వెంకటయ్యలు బదిలీ అయ్యారు. వెంకటేశ్, భాస్కర్ తాడూరు పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా అమర్ సింగ్ ఉప్పునుంతల, వెంకటయ్య అచ్చంపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

కల్వకుర్తి, జూలై 27 : కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో టాపర్‌గా నిలిచిన 14 మంది విద్యార్థులకు మిత్ర-85 (ఇంటర్ పూర్వ విద్యార్థుల బ్యాచ్) ఆధ్వర్యంలో ప్రతిభా అవార్డులతోపాటు రూ.70వేల నగదును అందజేశారు. శనివారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. మిత్ర-85 బ్యాచ్ పూర్వ విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

'సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి'

ఊర్కొండ, జూలై 27 : గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మాజీ సర్పంచ్ అనిత నాగోజీ అన్నారు. మండలంలోని ఊర్కొండ పేటలో ఇటీవల ఎస్సై వీరబాబు, సీఐ నాగార్జునతో కలిసి సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ అనిత నాగోజీ శనివారం సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతు సాయంగా రూ.20వేలు గ్రామ పెద్దలకు అందజేశారు. గ్రామాభివృద్ధికి యువకులు సహకరించాలని ఆమె కోరారు.

పశువైద్యాధికారిగా ఉదయ్‌కుమార్‌రెడ్డి

తిమ్మాజిపేట, జూలై 27 : తిమ్మాజిపేట మండల పశువైద్యాధికారిగా ఉదయ్‌కుమార్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. పదేండ్లు ఇక్కడ పనిచేసిన శివరాజ్ మిడ్జిల్ మండలానికి బదిలీ కాగా, ఆయన స్థానంలో గోపాల్‌పేట్ నుంచి ఉదయ్‌కుమార్ ఇక్కడికి వచ్చారు.

రేషన్ బియ్యం పట్టివేత

తిమ్మాజిపేట, జూలై 27 : మండల కేంద్రంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ కుమార్ తెలిపారు. ఆటోలో 10క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రామ్మోహన్‌తో కలిసి పట్టుకున్నట్లు వెల్లడించారు. మంగనూరుకు చెందిన చిన్నబుడ్డయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేడు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

వంగూరు, జూలై 27 : మండలంలోని పోల్కంపల్లిలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు కశిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి తెలంగాణ వాదులు, వివిధ ప్రజా సంఘాల నేతలు, యువకులు, మహిళలు హాజరు కావాలని కోరారు.

తాసీల్దార్‌కు వినతి

ఉప్పునుంతల, జూలై 27 : మండలంలోని కంసానిపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామస్తులు శనివారం తాసీల్దార్ సునితకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసిందని, అందుకుగానూ అనువైన ప్రభుత్వ స్థలం కేటాయించాలని వారు కోరారు. భూసేకరణ చేసి స్థలం కేటాయిస్తామని తాసీల్దార్ హామీ ఇచ్చారు.

రుణమాఫీ పేరుతో మోసం

వెల్దండ, జూలై 27 : ఎన్నికలకు ముందు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతులను మోసగించారని బీజేపీ కల్వకుర్తి తాలూకా ఇన్‌చార్జి శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు యాదగిరి, మంగ్యానాయక్, మోహన్‌రెడ్డి, విష్ణుగౌడ్ , ఆనంద్, దేవేందర్‌రెడ్డి, పర్వతాలు ఉన్నారు.

కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలి

అచ్చంపేటటౌన్ : మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కల్వకుర్తి, జూలై 27 : కల్వకుర్తి మున్సిపాలిటీలోని సుభాష్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యానికి వినతిపత్రం అందజేశారు. కాలనీ ఏర్పడి ఇప్పటికి 25 సంవత్సరాలు గడుస్తున్నా.. కాలనీలో డ్రైనేజిలు పూర్తి స్థాయిలో చేపట్టలేదని, మురుగు రోడ్లపై పారుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, జూలై 27 : అచ్చంపేట పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని సీపీఐఎం ఆధ్వర్యంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐఎం మండల కార్యదర్శి మల్లేశ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వర్ధన్ సైదులు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీ వరకు మెయిన్ రోడ్డు నుంచి బీటీ రోడ్డు వేయాలని, అలాగే ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీళ్ల కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలనీలో ఉన్న పలు సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పెంటమ్మ, అరుణ, లింగమ్మ, షబానా, శాంతమ్మ, సువర్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సుభాష్‌నగర్ కాలనీవాసులు

బల్మూరులో..

బల్మూరు, జూలై 27 : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల నాయకుడు శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించారు. సీసీ రోడ్లపైన మురుగు పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం చేసినప్పుడు వేసిన మట్టి తీయకపోవడంతో రోడ్లు బురదమయంగా ఏర్పాడిందన్నారు. కార్యక్రమంలో నాయకులు లాల్‌అహ్మద్, ఆంజనేయులు, బాబర్, ఉన్నారు.

నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై హృషికేశ్

మత్స్యకారులతో మాట్లాడుతున్న ఎస్సై హృషికేశ్

కొల్లాపూర్, జూలై 27: కృష్ణానది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్లాపూర్ మండల ఎస్సై హృషికేశ్ అన్నారు. శనివారం మండలంలోని సోమశిల గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సోమశిలలోని వీఐపీ ఘాట్ల వద్ద వరద నీటి ఉధృత్తిని పరిశీలించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయించారు. జూరాల నుంచి వరద ఎక్కువ మొత్తంలో వస్తోందని మత్స్యకారులు నదిలో చేపల వేట వెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

జిల్లా అభివృద్ధిపై సీఎం స్పందించాలి

సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

నాగర్‌కర్నూల్, జూలై 27 : నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్రాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేసి పుట్టినగడ్డకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. ఆదివారం సీఎం కల్వకుర్తి పర్యటన సందర్భంగా శనివారం సీఎంకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా విద్య, వైద్యరంగాల్లో వెనకబడి ఉన్నదన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లా దవాఖానలో గుండె క్యాన్సర్ వ్యాధులకు శస్త్ర చికిత్స లేదని, వాటి కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. అచ్చంపేటలో పేపర్ పరిశ్రమ, కొల్లాపూర్‌లో సున్నపు పరిశ్రమ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు హెల్త్ చెకప్

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న దవాఖాన సిబ్బంది

అచ్చంపేటటౌన్, జూలై 27 : అచ్చంపేట పట్టణంలోని బాలసదన్ ఆశ్రమ పాఠశాలలో పట్టణ ప్రభుత్వ ఏరియా దవాఖాన ఆధ్వర్యంలో డాక్టర్ కీర్తన శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి అవసరమై వారికి మాత్రలను అందజేశామన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది నరేశ్, పద్మ, హనుమంతు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న చంద్రమౌళి

వంగూరు, జూలై 27 : మాజీ ఎమ్మెల్యే బట్కరి కృష్ణ కురుమ నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని ఉమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం కేవైసీఎస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన సేవలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటయ్య, శ్రీనివాసులు, భగవంతు, బంగారయ్య, రామస్వామి, రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షపు నీటిలో మిషన్ భగీరథ గేట్‌వాల్వ్

కోడేరు 3వ వార్డులో లీకేజీ అవుతున్న గేట్‌వాల్వ్

తాడూరు, జూలై 27 : మండలంలోని మేడిపూర్ గ్రామ సమీపంలోని పెట్రోల్‌బంక్ వద్ద ఉన్న ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ గేట్‌వాల్వ్ వద్ద పెద్ద గుంత ఏర్పడింది. ఆ గుంతలో వర్షపు నీరంతా నిల్వ ఉండడంతో ఈ నీరంతా మిషన్ భగీరథ తాగునీటిలో కలుషితమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ గేట్‌వాల్వ్‌కు మరమ్మతు చేయాలని ఎన్నోసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గేట్ వాల్వ్‌కు మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కోడేరులో..

కోడేరు, జూలై 27 : మండల కేంద్రంలోని 3వ వార్డులో తాగునీటిని సరఫరా చేసే గేట్ వాల్ లీకేజీ కావడంతో తాగునీళ్లు రోడ్డుపై పారుతున్నాయి. మూడు రోజులుగా గేట్ వాల్వ్ లీకేజీ అవుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. తాగునీరు లీకేజీ అవుతుండడంతో నీటిని తాగితే అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి లీకేజీని అరికట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TOLET SHOPS
★ Tolet Shops Near one town Police Station, Beside Apollo Pharmacy, Mahabubnagar. Contact: 9542300569.
NT-MBNR

PLOT FOR SALE
★ మహబూబ్‌నగర్ ఐటీ పార్క్ దగ్గరలో 1 ఎకరా అగ్రికల్చర్ East Face ల్యాండ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 9642799800 / 9346902007.
NT-326291

డాక్యుమెంట్ పోయినది
జంగిడి కాశమ్మ భర్త కీ॥శే॥ జంగిడి చెన్నయ్య, వయస్సు: 58 సం॥లు, నివాసం: ఇం. నెం: 12-197, రామ్‌నగర్ కాలనీ, నాగర్‌కర్నూల్ జిల్లా, నా యొక్క గృహ ప్లాటు విక్రయ దస్తావేజు ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 3263/87, తేది: 20-07-2024 నాడు ఆర్.టి.సి. బస్సులో మహబూబ్‌నగర్ నుండి నాగర్‌కర్నూల్ వెళ్ళుతుండగా నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు మార్గమధ్యలో పడిపోయినవి, కావున ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంటు దొరికినచో క్రింది నంబరుకు సంప్రదించగలరని మనవి.
9440588416

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్ పోయినది
పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం. 1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సర్వే నెం. 565/ఈ విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (ప్రాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) పత్రాలు కలిగి ఉన్న అగ్రికల్చర్ ఆస్తికి సంపూర్ణ యజమాని, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునది ఏమనగా. సర్వే నెం.565/ఈ, విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (ప్రాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం.1830/2021 వారం రోజుల క్రితం పోయినది. కావున ఎవరైనా దొరికినచో అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.
పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం.1-5-73/2/బి, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సెల్ నెం. 9346794570.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794